# బైబిలు సిద్ధాంతమైన త్రిత్వము

మొదటి పాఠము

మొదటి పాఠము: త్రిత్వమునకు పరిచయం

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
ప్రశ్న 1: ........ 1
ప్రశ్న 2: ........ 3
దైవిక అద్వితీయత ........ 5
ప్రశ్న 3: ........ 6
ప్రశ్న 4: ........ 8
దైవిక త్రియేకత ........ 10
ప్రశ్న 5: ........ 10
ప్రశ్న 6: ........ 12
ప్రశ్న 7: ........ 15
ప్రశ్న 8: ........ 17
దైవక ఐక్యత ........ 18
ప్రశ్న 9: ........ 19
ప్రశ్న 10: ........ 20
ప్రశ్న 11: ........ 22
ముగింపు ........ 25



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలు సిద్ధాంతమైన త్రిత్వము

మొదటి పాఠము: త్రిత్వమునకు పరిచయం

చర్చా గైడు

సహా

డా. ఉచె అనిజర్
డా. సుఖ్వంత్ ఎస్. భాటియా
డా. గ్యారెత్ కాక్రెల్
డా. లిన్ కహిక్
డా. బ్రాండన్ డి. క్రో
డా. విలియం ఎడ్గార్
డా. జె. స్కాట్ హోరెల్
రెవ. క్లెటే హక్స్
డెన్నిస్ ఇ. జాన్సన్
ప్రొ. ముమో కిసవు
డా. జిమ్ మాప్లెస్
డా. స్టీవ్ మెక్కిన్నేన్
డా. జెఫ్రీ మూర్
రెవ. పెర్మన్ పియరీ
రెవ. డా. పౌల్ ఆర్. రాబే
ప్రొ. బ్రాండన్ పి. రోబ్బిన్స్
డా. థామస్ ఆర్. శ్రైనర్
ది వెరీ రెవ. డా. జస్టిన్ టేర్రి
డా. కే. ఎరిక్ థోయెన్స్
డా. డేనియల్ ట్రేయియర్
డా. కార్ల్ ఆర్. ట్రూమాన్
రెవ. డా. సైమన్ విబర్ట్
డా. స్టీఫెన్ జే. వెల్లుమ్
రెవ. వలెరి జడోరొజ్ని

## ఉపోద్ఘాతము

ఒక క్రైస్తవ వేదాంత బోధకునిగా, త్రిత్వమును గురించి ప్రజలు నన్ను తరచుగా అడుగుతారు. త్రిత్వ సిద్ధాంతము అంటే ఏమిటి మరియు లేఖనములో అది ఎక్కడ ఉందో తెలుసుకోవాలని విద్యార్థులు కోరుకుంటారు. "త్రిత్వము" అను పదం బైబిలులో అస్సలు కనిపించదు అని తెలుసుకొని వారు చాలాసార్లు ఆశ్చర్యపోతారు. అయినప్పటికీ, ఆ సిద్ధాంతము మన క్రైస్తవ విశ్వాసమునకు ఎంత కేంద్రీయమైనది అంటే, దానిని ఉద్ఘాటించని సంఘమును "క్రైస్తవ సంఘం" అని పిలచుట అసాధ్యమవుతుంది. కాబట్టి, ఈ పాఠములో మనం చూడబోవుతున్నట్లు, ఈ పదం బైబిలులో లేకపోయినప్పటికీ, లేఖనములన్నిటిలో దేవుని "ఏకత్వము" మరియు "త్రిత్వము" అను ఆలోచనలను మనం కనుగొంటాము.

*బైబిలు సిద్ధాంతమైన త్రిత్వము అను మన పాఠ్యక్రమములో* ఇది మొదటి పాఠము, మరియు దీనికి "త్రిత్వమునకు పరిచయం" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, మన త్రియేక దేవుని గురించి బైబిలు బోధించుచున్నట్లు క్రైస్తవులు నమ్ము విషయముల మీద దృష్టిపెడదాము.

### ప్రశ్న 1:

### దేవుడు ఒకే సారములో ముగ్గురు పురుషమూర్తులు అని క్రైస్తవులు చెప్పినప్పుడు వారి అర్థం ఏమిటి?

"త్రిత్వము" అను పదమునకు "త్రియేక" - ఒకనిలో ముగ్గురు అని అర్థము. కాబట్టి, త్రిత్వ సిద్ధాంతమును ఈ విధంగా నిర్వచించవచ్చు: దేవుడు ఒకే దైవిక సారములో ముగ్గురు దైవిక పురుషమూర్తులైయున్నాడు. ఈ అంశము దీనికి అనుబంధ పదములైన "త్రియేకత" మరియు "త్రియేక



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు” అను పదములలో కూడా కనిపిస్తుంది. అయితే, దేవుడు ఒకే సారములో ముగ్గురు పురుషమూర్తులని క్రైస్తవులు చెబుతున్నప్పుడు వారి అర్థం ఏమిటి?

### ది వెరీ రెవ. డా. జస్టిస్ టేర్రీ

మనం త్రిత్వ సిద్ధాంతమును గురించి మాట్లాడునప్పుడు, అక్కడ ఉపయోగించు సాధారణ భాష ఏమిటంటే, మనకు ముగ్గురు పురుషమూర్తులలో ఒకే దేవుడు ఉన్నాడు - ముగ్గురు పురుషమూర్తులలో ఒకే సారము. ఇప్పుడు, దీని అర్థం ఏమిటి? మనం ఒకే ఒక్క దేవుడు ఉన్నాడని చెబుతున్నాము. కాబట్టి, ఇది క్రైస్తవులు ఉద్ఘాటించాలని కోరు ఒక చాలా ప్రాముఖ్యమైన విషయమైయున్నది. ఇది మనం లేఖనములయందంతటా పొందు మహా ప్రత్యక్షత అయ్యున్నది. ఒకే దేవుడు ఉన్నాడు, ముగ్గురు కాదు. ఒక్కడే. ఒకే దేవుడు. ఈ ఒక్క దేవుడు తండ్రి కుమారుడు మరియు పరిశుద్ధాత్మ దృష్ట్యా దేవుడు ఎవరో బయలుపరుస్తాడని మనం కనుగొంటాము — ముగ్గురు *పురుషమూర్తులు* — ముగ్గురు వ్యక్తులు కాదుగాని ఒకే దేవుని ముగ్గురు పురుషమూర్తులు అయ్యున్నారు. కాబట్టి, కుమారుని పంపు తండ్రి ఉన్నాడు, ఆ కుమారుడు, ఆయన మరణ పునరుత్థానముల తరువాత, తండ్రి యొద్దకు వెళ్లగా, ఆయన ఆత్మను పంపుతాడు. కాబట్టి, మనం దేవుని గురించి తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ దృష్ట్యా ఆలోచించవచ్చు. వారు సృష్టిలో ఒక్కసారిగా ఆరంభిస్తారని దీని అర్థం కాదు. కాదు, మనం సృష్టి యొద్దకు తిరిగివెళ్లవచ్చు; దేవుడు ముందే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అయ్యున్నాడు — ముగ్గురు పురుషమూర్తులలో ఒకే దేవుడు. లోకములో, సృష్టిలో మనం ఏమి చూస్తామంటే, దేవుడు లోకముతో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మగా సంభాషిస్తాడు. దేవుడిని “తండ్రి” అని పిలువమని యేసు మనకు బోధించాడు. యేసు మనకు పరిశుద్ధాత్మను గురించి బోధించాడు. కాబట్టి, దీనిని అర్థం చేసుకొనుటకు అత్యంత సూటైన మార్గం ముగ్గురు పురుషమూర్తులలో ఒకే ఒక్క దేవుడు ఉన్నాడు.

### డా. జెఫ్రీ మూర్

క్రైస్తవ వేదాంతశాస్త్రములో, మనం దేవుని గురించి త్రియేక దేవుడు అని మాట్లాడతాము — త్రిత్వము, ముగ్గురిలో ఒకరు ఒకరిలో ముగ్గురు — ఎందుకంటే ఆయనను గురించి బైబిల్ ఇలానే మాట్లాడుతుంది. మనం దేవుని ఈ త్రిత్వ-ఆకార డబ్బాలో అమర్చుటకు, లేక మరొక పని చేయుటకు ప్రయత్నించము. చూడండి, దేవుని తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మగా అర్థము చేసుకోలేని చాలామంది, త్రిత్వము అను ఆలోచనను ఇష్టపడని చాలామంది, బైబిలు ఈ పదమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపయోగించదు అను విషయమును గురించి ఆటంకం చెబుతుంటారు. అయితే పదము ఇక్కడ ఔచిత్యమైనది కాదు. దేవుని గురించి బైబిలు మాట్లాడు విధానమునకు అనుగుణంగా దేవుని గురించి మాట్లాడుట ఇక్కడ ముఖ్య విషయమైయున్నది...కాబట్టి మనం “సారము” “వ్యక్తిత్వము” అను పదములను సృష్టిస్తాము — “మనము” అని చెప్పినప్పుడు, చాలా కాలం క్రితం నివసించిన గ్రీకు ల్యాటిన్ పదములను ఉపయోగించిన క్రైస్తవులను గురించి మాట్లాడుతున్నాను — మరియు ఇప్పుడు మనం “వ్యక్తిత్వము” మరియు “సారము” వంటి పదములను త్రిత్వమును గురించి మాట్లాడునప్పుడు ఉపయోగిస్తాము. దేవుని సారము ఒకటే; ఆయన వ్యక్తిత్వము ముగ్గురు. ఇవన్నీ ఏ విధంగా అమర్చబడతాయో అర్థం చేసుకొనుటకు ప్రయత్నించుటకు, మనం బైబిలులోకి తిరిగి వెళ్లి బైబిలు దేవుని గురించి తండ్రిగా మాట్లాడుతుందని కనుగొంటాము, కాబట్టి మనం తండ్రి అను ఈ వ్యక్తిత్వమును గురించి మాట్లాడతాము. అది కుమారుడు దేవుడని మాట్లాడుతుంది. అది పరిశుద్ధాత్మ దేవుడు అని మాట్లాడుతుంది... బైబిలు ఏమి చెబుతుందని మనం తరచుగా పరీక్షించు వరకు, మనం సరియైన పరిమాణములలో ఉంటాము, మన కొరకు దేవుని గొప్ప ప్రేమ, ఆయన మనతో సంబంధము కలిగియుండు విధానమును గురించి ఆలోచించుటలో మనకు సహాయం చేయు ఉపయోగకరమైన సంభాషణను కలిగియుండగలుగుతాము.

దేవుడు ఏకైక దైవిక సారమని మనం చెప్పినప్పుడు, ఆయన ఏకైక సృష్టింపబడని సృష్టికర్త అని ఉద్ఘాటిస్తాము. రోమా. 1:25 ప్రకారం, ఏకైక సృష్టింపబడని సృష్టికర్త ఉన్నాడు, మరియు లోకములోని వస్తువులన్నీ దేవుడు సృష్టించిన క్రమములో భాగమైయున్నవి. త్రిత్వ సిద్ధాంతము ఏకైక దైవిక సారము, లేక దేవదేవునిలోని త్రిత్వములో ఉన్న పురుషమూర్తులు లేక వ్యక్తిత్వములను గురించినది అయ్యున్నది.

## ప్రశ్న 2:

## త్రిత్వము వంటి సంక్లిష్టమైన సిద్ధాంతమును మనం ఎలా అర్థం చేసుకొనుట మొదలుపెట్టగలము?

త్రిత్వము దేవునిని గురించిన అత్యంత సంక్లిష్టమైన సిద్ధాంతములలో ఒకటైయున్నది. దానిని కొంత వరకు అర్థం చేసుకోవచ్చుగాని, చాలా వరకు అర్థం చేసుకొనుట సాధ్యం కాదు, లేక వేదాంతవేత్తలు దీనిని “మర్మాత్మకమైనది” అని పిలుస్తారు. అయినప్పటికీ, అది మన విశ్వాసములోని అత్యంత మౌలిక నమ్మకమైయున్నది. మనం ఏకైక సత్య దేవుని తెలుసుకొని ఆరాధించాలని కోరితే, మనం త్రియేక దేవుని

తెలుసుకొని ఆయనను ఆరాధించాలి. కాబట్టి, దీనినంతా మనస్సులో ఉంచుకొని, త్రిత్వము వంటి సంక్లిష్టమైన సిద్ధాంతమును మనం ఎలా అర్థము చేసుకొనుట ఆరంభించగలము?

**డా. జిమ్ మాప్లెస్**

త్రిత్వ సిద్ధాంతము వంటి అట్టి సంక్లిష్టమైన సిద్ధాంతము క్రైస్తవ వేదాంతశాస్త్రమునకు మూలముగా ఎలా మారింది అని ఆశ్చర్యపోతుంటారు, వాస్తవానికి "త్రిత్వము" అను పదం లేఖనములో కనిపించదు. త్రిత్వము అను అంశము, ఆలోచన, లేఖనములో ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉంది... కాబట్టి, త్రిత్వము అను సిద్ధాంతమును తర్కముతో కనుగొనలేము. చాలామంచి చెప్పినట్లు, అది అకారణమైనది కాదు, కానీ ఆ సిద్ధాంతము, దానిని గురించిన జ్ఞానము, కేవలం ప్రత్యక్షత ద్వారా మాత్రమే కలుగుతాయి. దేవుడు మనకు బయలుపరచిన విషయముల ద్వారా మాత్రమే మీరు దానిని అర్థం చేసుకోగలరు...త్రిత్వము యొక్క కార్యము లేఖనములో ఉన్న ప్రధానమైన సిద్ధాంతములు మరియు భాగములలో కనిపిస్తుంది — సృష్టి, నరావతారం, పునరుత్థానం, విమోచన, పవిత్రపరచబడుట వంటి వాటిలో — మనం "ఎకనామిక్" త్రిత్వము అని పిలచుదానిలో త్రిత్వము యొక్క కార్యమును, అనగా పలు స్థలములలో, త్రిత్వము యొక్క కార్యమును చూస్తాము. కాబట్టి క్రైస్తవ వేదాంతశాస్త్రము కొరకు దానిని అర్థం చేసుకొనుట మరియు ఈ సిద్ధాంతములను అర్థం చేసుకొనుట ప్రాముఖ్యమైయున్నది, అయితే త్రిత్వమును గురించిన అవగాహన దానిని ఐక్యతగా ఉంచుతుంది, అది దేవుని ప్రత్యక్షత వలెనే మనకు కలుగుతుందిగాని నరుని తర్కము మరియు అవగాహన ద్వారా కాదు. ఇది చాలామందికి అర్థ రహితముగా అనిపిస్తుంది, కానీ దానికి కారణం క్రైస్తవ సిద్ధాంతములోని అట్టి ముఖ్య భాగమును అర్థం చేసుకొనుటకు వారు దేవుని ప్రత్యక్షత వైపుకు చూడరు.

**డా. సుఖ్వంత్ ఎస్. భాటియా**

ఒక వ్యక్తి త్రిత్వ సిద్ధాంతమును అర్థం చేసుకొనుటకు... వారు దేవుడు అను అంశముతో ఆరంభించాలని నేను ఎల్లప్పుడూ చెబుతాను. వారు ముందు దేవుని అర్థం చేసుకోవాలి. యేసు క్రీస్తు పోషించిన భూమికను, ఆయన ఎందుకు వచ్చాడు అను విషయమును అర్థం చేసుకొని, తరువాత ఆయన పరిశుద్ధాత్మ వస్తాడని ఎందుకు చెప్పాడు అను విషయములోనికి ముందుకు సాగాలి. కాబట్టి, త్రిత్వ సిద్ధాంతమును సరియైన రీతిలో అర్థం చేసుకొనుటకు, మీరు బైబిలును అర్థం చేసుకోవాలి. దానిని మీరు వ్యాఖ్యానించాలి; దానిని మీరు అధ్యయనం చేయాలి. నేను ఒకరికి త్వరిత జవాబును, ఉదాహరణను ఇవ్వలేను, "ఓహ్, త్రిత్వము నీటి

> వంటిది." చూడండి, అది H2O అని చెప్పవచ్చు — అది ఘన రూపములో, ద్రవ్య రూపములో ఆవిరి రూపములో ఉండవచ్చు, కాబట్టి అది ఒకే సారమైనా విభిన్నమైన రూపములను కలిగియున్నది." చూడండి, నేను ఒకరి తలతో మాటలాడుట లేదు కాబట్టి వారికి అలాంటి జవాబు అవసరం లేదు. అది హృదయమునకు సంబంధించిన విషయం. కాబట్టి, వారు అంశమును అర్థం చేసుకొనుటకు, లేఖనములు మన ఆలోచనను, మన అవగాహనను, పరిశుద్ధాత్మ దానిని మన జీవితములకు అనువర్తించుటను లేఖనములు నడిపించాలి, అప్పుడే నేను ఆ అంశమును అర్థం చేసుకోగలను. కాబట్టి, అది త్వరిత జవాబు లేక త్వరిత పరిష్కారం కాదు.

త్రిత్వము యొక్క పరిచయమును మనం కొనసాగించుచుండగా, మనం మూడు ప్రాముఖ్యమైన అంశములను దగ్గరగా పరిశీలన చేద్దాము. మొదటిగా, దైవిక అద్వితీయతను గురించి బైబిలు ప్రత్యక్షతను చూద్దాము. రెండవదిగా, దైవిక త్రియేకతను గురించి లేఖనము మనకు ఏమి బోధిస్తుందో చూద్దాము. మూడవదిగా, దేవదేవునిలోని పురుషమూర్తుల యొక్క దైవికమైన ఐక్యతను పరిగణిద్దాము. మొదటిగా, దేవుని దైవిక అద్వితీయతను చూద్దాము.

## దైవిక అద్వితీయత

దేవుని అద్వితీయతను గురించి మనం మాట్లాడునప్పుడు, మనం చాలాసార్లు దేవుని దైవిక సారము"ను గురించి మాట్లాడతాము. మన అర్థం ఏమిటంటే, తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మను ఐక్యపరచు లేక వారిలో సామాన్యముగా ఉన్న విషయములు, ఫలితంగా వారు ఒకరిగాను, ఒకే విధముగా, సమానముగాను ఉంటారు. త్రిత్వ సిద్ధాంతములో దేవుని అద్వితీయతను గురించిన ఈ అవగాహన షెమా అని పిలువబడు పాత నిబంధన ఒప్పుకోలులో నుండి ఆరంభమైయ్యింది. మనం షెమాను ద్వితీ. 6:4లో కనుగొంటాము, అక్కడ ఈ మాటలు చదువుతాము:

> ఇశ్రాయేలూ వినుము: మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా (ద్వితీ. 6:4).

ఇక్కడ "అద్వీతీయుడు" అని అనువదించబడిన హెబ్రీ పదము ఎకాద్ (אֶחָד), ఎక్కువగా దీనిని ఒక సంఖ్యగా మాత్రమే అర్థం చేసుకుంటారు. దీనికి దేవుడు సంఖ్యాపరంగా ఒక్కడే అని అర్థం. కాబట్టి, దేవుడు ఒకే సారమని మనం చెప్పినప్పుడు, ఒకే ఒక్క దేవుడు ఉన్నాడని మనం ఉద్ఘాటిస్తున్నాము. ఆయన తప్ప మరి ఎవ్వరూ లేరు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రశ్న 3:

## దేవుడు అద్వితీయుడు లేక ఒక్కడే అని క్రైస్తవులు చెబుతున్నప్పుడు వారి అర్థం ఏమిటి?

వేదాంతశాస్త్ర పదములలో, దేవుడు *ఒకే* ఆత్మ, దైవిక వ్యక్తిత్వము, దైవిక స్వభావము, దేవదేవుడు, లేక దైవము అని చెబుతున్నాము, ఈ పదములను యోహాను 4:24; అపొ. 17:29; రోమా. 1:20, కొలస్సీ. 2:9లో చూడవచ్చు. ఆయన ఆరంభము లేక అంతము లేకుండా ఉనికిలో ఉన్నాడు కాబట్టి ఆయన నిత్యుడు కూడా. నిత్యుడైన దేవుడు ముగ్గురు పురుషమూర్తులుగా ఉన్నాడని మనం నమ్ముతున్నప్పటికీ, దేవుడు మూడుగాక ఒకే దైవిక సారములో ఉనికిలో ఉన్నాడను లేఖనము యొక్క మౌలిక బోధనను ఇది మార్చదు. దీనికి క్రైస్తవులు ఒకే దేవుని నమ్మి ఏక దైవ ఆరాధికులేగాని, అనేక దేవతలను నమ్మి బహుదేవతారాధికులు కాదని అర్థం. కాబట్టి, దేవుడు అద్వితీయుడు అని చెబుతున్నప్పుడు క్రైస్తవుల అర్థం ఏమిటి?

### రెవ. క్లెటే హక్స్

దేవుడు "ఒక్కడే" అని వేదాంతవేత్తలు మాట్లాడునప్పుడు, వారు ఎంతమంది దేవుళ్ళు ఉన్నారు అను విషయమును గురించి మాట్లాడుతున్నారు. "స్వభావములో ఒకే దేవుడు; ఒకే స్వభావము ఆయనే దేవుడు," ఇది నిజముగా పాత నిబంధనలోనిదే, షేమా — "ఇశ్రాయేలూ వినుము: మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా" దేవుడు నిత్యుడు మరియు సృష్టింపబడనివాడు కాబట్టి, ఒకరి కంటే ఎక్కువ ఎలా ఉండగలరు? దేవుడు ఒక్కడే.

### రెవ. డా. సైమస్ విబర్ట్

దేవుడు ఒక్కడే — "ఒకే దేవుడు" మరియు ఒకే ఒక్క దేవుడు" — అని క్రైస్తవులు మాట్లాడునప్పుడు, ఒకే ఒక్క దేవుడు ఉన్నాడని వారి అర్థం...ఇతర దేవుళ్లు ఉంటే, వారు దేవుళ్లు కారను ఆలోచనతో పాత నిబంధన పెనుగులాడుతున్నట్లు కనిపిస్తుంది, ఎందుకంటే దేవుడు తుదకు సర్వ-శక్తిమంతుడు మరియు ఏకైక సత్య దేవుడు. అంటే క్రైస్తవులు ఒకే దేవుని ఆరాధించువారు; వారు ఒకే దేవుని మాత్రమే నమ్ముతారు. దేవుడు ముగ్గురు పురుషమూర్తులు మరియు ఒకే దేవుడు అని మనం వ్యక్తపరచిన ప్రతిసారి, దేవుడు ఒక్కడే అను వాస్తవమును మనం ఏ విధంగాను ఎదురించుట లేదు. ఒకే దేవుడు ఉన్నాడు, ముగ్గురు పురుషమూర్తులలో తండ్రి, కుమారుడు మరియు

పరిశుద్ధాత్మగా తన ప్రేమను చూపు మరియు ప్రేమించు దేవుడు, అయితే మనం ఒకే దేవుని నమ్ముతాము.

### డా. జె. స్కాట్ హోర్రెల్

చూడండి, దేవుడు ఒక్కడే అని చెప్పుట — దీనిని మనం నమ్ముతాను, మనం *ఏక దైవ ఆరాధికులము,* కాబట్టి ఒకే దేవుని నమ్ముతాము — ద్వారా మనం మరలా ఆదికాండము 1వ అధ్యాయమునకు తిరిగి వెళ్తాము, "ఆదియందు *దేవుడు* భూమ్యాకాశములను సృజించెను," ఆయన సమస్తమును సృజించాడు. కాబట్టి, ఒకే ఒక్క దేవుడు ఉన్నాడు. తరువాత మనం మోషే వ్రాసిన ఐదు పుస్తకములైన, పంచగ్రంథములో కొనసాగితే, ద్వితీ. 4:39 మరియు ఇతర వాక్యభాగములు దానిని పునరావృతం చేయుటను మనం కనుగొంటాము. భూమ్యాకాశములను సృజించిన ఏకైక దేవుడు ఉన్నాడు...కాబట్టి ఇశ్రాయేలు యొక్క గొప్ప *షెమా* — ఇశ్రాయేలూ వినుము: మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా — దీనంతటిలో చాలా కీలకమైన వాక్య భాగమైయున్నది...హెబ్రీ భాషలో ఆ చిన్న పదం *ఎకేద్* "అద్వితీయుడు" 960 సార్లు ఉపయోగించబడింది. లేఖనములలో "అద్వితీయుడు లేక ఒక్కడు" అను మాటకు ఇది ముఖ్య పదము. అయితే కొన్ని సమూహములు చెబుతున్నట్లు ఇది దేవుని ఒకే వ్యక్తిత్వమునకు పరిమితము చేయదు. చాలాసార్లు ఇశ్రాయేలు అంతా *ఒకే వ్యక్తిగా* వచ్చుటను గురించి, లేక ఆదాము హవ్వలు *ఏక* శరీరము అగుటను గురించి, లేక *ఒక* ద్రాక్ష గుచ్చాను గురించి మాట్లాడునప్పుడు *ఎకేద్* అనే ఇదే పదం ఉపయోగించబడింది. ఈ విధంగా అది చాలాసార్లు ఉపయోగించబడింది. క్రొత్త నిబంధనలో, యేసు కూడా దీనిని పునరావృతం చేస్తాడు. దేవుడు ఒక్కడే అని మనం నమ్ముతాము, అయితే ఆయన ఆదాము హవ్వలు, లేక మొదటి స్త్రీ పురుషులను గురించి మాట్లాడుతూ, వారు "*ఏక* శరీరము" చేయబడ్డారు అని చెబుతాడు. మరొకసారి, అదే పదజాలము ఉపయోగించబడింది... ఆయన ఒక్కడే, అయితే వ్యక్తిగత ఒంటరి ఒకే దేవుని గురించిన ఆలోచన ఇక్కడ లేదు. ఆయన ఆ ఐక్యతలో బహుళత్వం ఉన్నవాడు, అలాగే దేవుడు ఒక్కడే అని పునరావృతం చేయు క్రొత్త నిబంధనలో ఇది కొనసాగుతుంది.

## ప్రశ్న 4:

## దేవుని సరళత సిద్ధాంతమును వేదాంతవేత్తలు ఎలా వివరించగలరు?

దేవుడు ఒక్కడే కాబట్టి, ఆయన ఏకైక దైవిక సారమని మనకు తెలుసు. ఆయన వస్తువులతో చేయబడలేదు, కాబట్టి ఆయనలో విభిన్నమైన భాగములు లేవు. ఆయన విభిన్నమైన మూలకములు లేక భాగముల మిశ్రమము కాడు. వేదాంతవేత్తలు దేవుని ఏకత్వములోని ఈ విషయమును చాలాసార్లు దేవుని "సరళత" అని పిలుస్తారు. దైవిక సరళత సిద్ధాంతము అంటే దేవుని సారము ఒక మిశ్రమము కాదు లేక ఆయనను భాగములుగా విభజించుట కూడా సాధ్యపడదు. అది దేవుడు "అద్వితీయుడు" అని తెలుపబడు ద్వితీ. 6:4 వంటి వచనములలో నుండి పుడుతుంది. అది యోహాను 4:24 వంటి వచనములలో ముగుస్తుంది, అక్కడ ఇలా వ్రాయబడియుంది, "దేవుడు ఆత్మస్వరూపి," మరియు ఒక ఆత్మగా ఆయన విభాగించబడలేనివాడు. దేవుని సరళత సిద్ధాంతమును వేదాంతవేత్తలు ఎలా వివరించగలరు?

### ప్రొ. బ్రాండన్ పి. రోబ్బిన్స్

వేదాంతవేత్తలు చాలాసార్లు దేవుని సరళతను గురించి మాట్లాడతారు, అనగా దేవుడు సంక్లిష్టమైనవాడు కాడని అర్థం. దేవుడు భాగములతో చేయబడలేదు. మనం పరిమితమైన సృష్టములము కాబట్టి, మనం ఒక సమయములో ఒకే విషయమును గురించి మాట్లాడగలము, కాబట్టి కొన్నిసార్లు దేవుని వర్ణించుటకు మనం భిన్నమైన పదములను ఉపయోగించాలి. ఆయన సర్వశక్తిమంతుడని, సమస్తమును ఎరిగియున్నవాడని మనం తెలియపరచాలి. దేవుడు ప్రేమాస్వరూపి, దేవుడు కనికరముగలవాడు, మరియు దేవుడు న్యాయవంతుడు వంటి విభిన్నమైన లక్షణములు ఆయనలో ఉన్నాయని మనం తెలియపరచాలి. అయితే ఆయన "సరళమైనవాడు" అని మనం చెప్పినప్పుడు, దాని అర్థం — మనం దానిని అసలు ఊహించలేని విధంగా — ఆయన అదే సమయంలో ఒక్కడైయున్నాడు. ఆయన నీతి ఆయన కనికరములో ఉన్నది. చూడండి, ఆయన న్యాయము ఆయన కృపలో ఉన్నది. ఆయన సంపూర్ణంగా సరళుడు మనం వలె విభిన్నమైన భాగములతో చేయబడలేదు. ఆయనకు చేతులు, కాళ్ళు, కన్నులు వంటివి లేవు, ఆయనలో విభిన్నమైన భాగములు లేవు. ఆయన ఒక సరళ లేక సాధారణ పురుషమూర్తి అయ్యున్నాడు.

**డా. విలియం ఎడ్గార్**

సరళత సిద్ధాంతము అనేక శతాబ్దములుగా వివాదములను ఎదుర్కొన్నది... ఆయన ఒక విధమైన వ్యక్తిత్వము — నేను ఇలా చెప్పగలిగితే — అని దీని అర్థమైయున్నది. ఆయన ఆయనకు బయట ఉన్న దేనిని కూడా ఆయనలో విలీనం చేసుకోడు. ఆయన పలు ముక్కల యొక్క సేకరణ కాదు. కొంత మంది వేదాంతవేత్తలు ఆలోచించునట్లు ఆయన అనేక భాగముల మిశ్రమము యొక్క కలయిక కాదు...దేవుడు ఆత్మయైయున్నాడు అని బైబిల్ చెబుతుంది. నిర్వచనము ప్రకారం ఆత్మ ఒక సరళమైన మూర్తిమత్వమేగాని, సేకరించబడిన, క్లిష్టమైన, బహుదేవతవాదము కాదు. మరొకసారి, ఇది మనకు ఆదరణ కలిగించు సిద్ధాంతం అయ్యున్నది, ఎందుకంటే దేవుడు పరిశుద్ధుడు అని దీని అర్థం. ఆయన సారములో విభిన్నమైన విషయములు అమర్చబడిన లేక కూర్పు చేయబడిన ఒక వస్తువుల కలయుక కాదు. ఆయన ఏమైయున్నాడో అదే అయ్యున్నాడు. ఆయన తనను తాను మోషేకు బయలుపరచుకున్నప్పుడు ఆ గొప్ప వచనం: "నేను ఉన్నవాడను అనువాడను." "నేను ఇవన్నీ అయ్యున్నాను..." అని ఆయన అనలేదు, ఆయన ఏమైయున్నాడో అదే అయ్యున్నాడు. కాబట్టి, ఆయన *సులువైనవాడు* లేక ఆయనలో ఏ ఆసక్తి లేక ఉత్సాహం లేక వ్యక్తిత్వం లేక ప్రేమ లేక లక్షణములు లేనివాడు కాదు, ఆయన వ్యక్తిత్వము పలు భాగముల కలయిక కాదు. ఆయన స్వచ్ఛమైన ఆత్మ.

**డా. కే. ఎరిక్ థోయెన్స్**

దేవుని వ్యక్తిత్వములోని సరళత ఆయన గుణముల ఐక్యతను గురించి మాట్లాడుటకు మరొక విధానమైయున్నది. దేవునిలో ఎలాంటి విభజన లేదు, వివాదము లేదు, తిరుగుబాటు లేదు. ఆయన ఉన్నవాటిలో, చేయువాటిలో సంపూర్ణముగా ఐక్యమైయున్నాడు. ఆయన తన ఉగ్రత మరియు ఆయన కృప మధ్య ఎన్నడు వివాదములో లేడు. ఆయన తన ఉగ్రత మూత తెరచుట కొరకు కృప మూతను మూయువాడు కాదు. ఆయన లక్షణములన్నీ అన్ని వేళల సంపూర్ణంగా కార్యము చేస్తున్నాయి, సంపూర్ణంగా ఒకదాని మీద ఒకటి ఆధారపడియున్నాయి, కాబట్టి ఆయన ఏమైయున్నాడో దానిలో సంపూర్ణంగా ఐక్యపరచబడియున్నాడు.

మనము చూడగలుగుతున్నట్లు, క్రైస్తవులు ఏకదేవవాదులైయున్నారు. ఒకే ఒక్క దేవుడు ఉన్నాడని మనం ఇతర అబ్రాహాము మతములతో సమ్మతిస్తాము. మరొకడు లేడు. అయితే,

క్రైస్తవ్యములో ఏదో విశేషత ఉంది. దేవుడు ఏకైక దైవిక సారమని మనం నమ్ముతాము, అదే సమయంలో దేవుడు నిత్యము నుండి ముగ్గురు పురుషమూర్తులుగా ఉనికిలో ఉన్నాడని కూడా మనం నమ్ముతాము.

ఆయన వ్రాసిన త్రిత్వము యొక్క పరిచయంలో, త్రిత్వ సిద్ధాంతము పాత నిబంధనలోని దైవిక ఏకత్వ ఒప్పుకోలుతో ఎలా ఆరంభమవుతుందో మనం చూశాము. ఇప్పుడు సిద్ధాంతము యొక్క పూర్ణత దైవిక త్రియేకత గురించి క్రొత్త నిబంధన చేయు ఒప్పుకోలుతో ఎలా ముగుస్తుందో చూద్దాము.

## దైవిక త్రియేకత

మత్తయి 28:19లో ఇవ్వబడిన గొప్ప ఆజ్ఞలో, యేసు ఇలా సెలవిచ్చాడు:

> **మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి (మత్తయి 28:19).**

ఇది దేవుని దైవిక త్రియేకతకు ఒక ఉదాహరణ మాత్రమే. దేవుని ఏకైక పరిశుద్ధ నామమును — యెహోవా — తండ్రి కుమారుడు మరియు పరిశుద్ధాత్మకు — అనగా త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులకు అనువర్తించుమని యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించాడు. మరియు ఈ ఏకైక నామములో, ఆయన అనుచరులు శిష్యులను చేసి, బాప్తిస్మం ఇవ్వాలి.

### ప్రశ్న 5:

### దేవుని త్రియేకతను గురించి క్రొత్త నిబంధనలోని ఏ వాక్యభాగములు బోధిస్తాయి?

దేవుడు ఒకే దైవిక సారములో ముగ్గురు దైవిక పురుషమూర్తులు అంటే అర్థం ఏమిటి? ఈ సిద్ధాంతం మనము అర్థం చేసుకొనుటకు కష్టమైనది అయినప్పటికీ, దానిలోని సంక్లిష్టతలను మనం గ్రహించలేనప్పటికీ, దానిలోని విభిన్నమైన సందర్భములను క్రొత్త నిబంధన అంతటా మనం కనుగొనవచ్చు. దేవుని త్రియేకతను గురించి క్రొత్త నిబంధనలోని ఏ వాక్యభాగములు బోధిస్తాయి?

**డా. జిమ్ మాప్లెస్**

> **క్రొత్త నిబంధనలో, మత్తయి 3వ అధ్యాయములో యేసు బాప్తిస్మములో, లూకా 1వ అధ్యాయములోని ప్రకటనలో త్రిత్వము యొక్క వ్యక్తీకరణములను మనం చూస్తాము, అయితే దానిని చాలా స్పష్టంగా మత్తయి 28వ అధ్యాయములో ఉన్న బాప్తిస్మ నియమములో చూస్తాము. యోహాను 14-16లో, మేడ గది ఉపదేశములో, త్రిత్వములోని సభ్యుల మధ్య ఉన్న పరస్పర సంబంధములను**

మన ప్రభువైన యేసు స్వయంగా క్రైస్తవులు మరియు వారు చేయు పనికి సంబంధములో వివరించాడు — తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ.

### ప్రొ. ముమో కిసవు

యోహాను 1వ అధ్యాయములో మనం ఇలా చదువుతాము, "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను" ... "సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయనలేకుండ కలుగలేదు." ఇక్కడ, మరొకసారి మనకు వాక్యం పరిచయం చేయబడింది... "మరియు వాక్యము శరీరధారి ఆయెను." మరియు ఇది వాక్యమైయున్న క్రీస్తు యేసు జననమైయున్నది — యోహాను సువార్త 1వ అధ్యాయం, 1వ వచనములో ఆదియందు దేవునితో ఉన్న దేవుడైయున్న వాక్యమును మనం వింటాము. తరువాత మనం త్వరగా 14, 15, 16 అధ్యాయములను చూస్తాము, అక్కడ యేసు స్వయంగా పరిశుద్ధాత్మ దేవుని గురించి మాట్లాడతాడు. తరువాత ఆయన "నేనును తండ్రియును ఏకమైయున్నాము" అని మాట్లాడుట ఆరంభిస్తాడు. కాబట్టి, మనకు తండ్రి పరిచయం చేయబడ్డాడు; కుమారుడు, పరిశుద్ధాత్ముడు కూడా మనకు పరిచయం చేయబడ్డారు. మత్తయి 28వ అధ్యాయములో ... ఇలా వ్రాయబడియున్నది, "కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు..."

### డా. బ్రాండస్ డి. క్రో

త్రిత్వమును గురించిన బోధను మనుష్యులు సృష్టించలేదుగాని, అది మనకు పరిశుద్ధ లేఖనముల పేజీలలో బయలుపరచబడిన సిద్ధాంతమైయున్నది...దేవుడు త్రిత్వముగా ఉనికిలో లేకపోతే మనకు అర్థముకాని అనేక వాక్యభాగములు లేఖనాలలో ఉన్నాయి — గొప్ప ఆజ్ఞ, 1 కొరింథీ 12 మరియు 1 కొరింథీ 8లో పౌలు, 1 పేతురు యొక్క ఆరంభ వచనం, హెబ్రీ పత్రిక యొక్క బోధన, మొదలగునవి...మనం త్రియేక దేవుని సేవించని పక్షమున మనకు అర్థము కాని వాక్యభాగములు లేఖనాలలో చాలా ఉన్నాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రశ్న 6:

## త్రిత్వము దృష్ట్యా పురుషమూర్తి లేక వ్యక్తిత్వము అంటే ఏమిటి?

మనం ముగ్గురు దైవిక పురుషమూర్తులను గురించి మాట్లాడినప్పుడు, మనం తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ అను ముగ్గురు భిన్నమైన పురుషమూర్తులను సంబోధిస్తున్నాము. "పురుషమూర్తి" అను పదమును "విశేషమైన, స్వయం-అవగాహనగల వ్యక్తిత్వము ఇతర వ్యక్తిత్వములతో సంబంధం కలిగియుండుట" అని నిర్వచించవచ్చు. అయితే, త్రిత్వము దృష్ట్యా ఒక పురుషమూర్తి ఎవరు?

**డా. డేనియల్ ట్రేయియర్**

త్రియేక దేవుని గురించి మనం మాట్లాడునప్పుడు "పురుషమూర్తి" అంటే ఏమిటో అర్థం చేసుకొనుట చాలా మర్మాత్మకమైన విషయం. త్రిత్వమును గురించి తాను వ్రాసిన ప్రఖ్యాతిగాంచిన రచన చివరిలో అగస్టిన్, మనం "పురుషమూర్తి" అను పదమును ఉపయోగించునప్పుడు "మూడు ఏమిటి?" అను మాటకు కేవలం జవాబిస్తున్నాము అంతే. "మూడు-ఫలానా" అని చెప్పుటకు మనకు ఒక విధమైన స్థలమును ఆక్రమించునది అవసరం, అయితే మనం ఏమి మాట్లాడుతున్నామో ఖచ్చితంగా మనకు తెలియదు. కొంత మట్టుకు, దీనికి కారణం మనం దైవిక మరియు మానవ వ్యక్తిత్వముల మధ్య ఉన్న సాదృశ్య క్రమమును తలక్రిందులు చేస్తాము. మనం మానవ వ్యక్తిత్వములను గురించి ఎందుకు మాట్లాడతాము అంటే, మనకు తెలిసిన వాస్తవికత అదే మరియు దానిని మనం దేవునికి ఆపాదించుటకు ప్రయత్నిస్తాము. అయితే, వాస్తవికత వేరుగా ఉంది. దేవుని వ్యక్తిత్వము ఆధారంగా మనం మనలను నిర్వచించుకోవాలి. ఆ విధంగా, మనకు తెలియని మర్మమును, త్రియేక దేవుని వ్యక్తిత్వము అంటే ఏమిటో సంపూర్ణంగా అర్థము చేసుకునే పరిస్థితిలో లేమని మనం గుర్తించాలి.

ఒక వ్యక్తి విశేషమైన అహం అని, ఒక వ్యక్తి యొక్క స్వయం-అవగాహన మరొకరికి లేని వేరే శరీరముతో, ఒక విశేషమైన వ్యక్తిగత పేరుతో ముడిపడియున్నదను ఆధునిక ఆలోచనను మనం నిశ్చయంగా ప్రక్కన పెట్టవచ్చు. ఆధునిక వ్యక్తిగత వ్యక్తిత్వమును త్రియేక దేవునిలోని పురుషమూర్తులకు మనం అనువర్తించవలసి వస్తే, మనం త్రిదేవుడు అనే అపాయములో పడే అవకాశం ఉంటుంది. మనం "దేవుని కమిటీ"ని కలిగియుంటాము. ఆధునిక వ్యక్తిగత వ్యక్తితముల యొక్క దైవిక సహవాసము త్రియేకత కాదు. అది దేవుని కమిటి అవుతుంది. కాబట్టి, ఒక వ్యక్తిత్వము అను పదమునకు మనం ఏ అర్థమును కలిగియున్నా, మనం ఆధునిక వ్యక్తిత్వము, అనగా వ్యక్తిత్వము అను భావన మీద దృష్టిపెట్టు ఆధునిక ఆలోచనను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గురించి మాత్రం మాట్లాడుట లేదు. ఈ వాస్తవికతను గురించి మనం వీలైనంత బైబిలు ఆధారంగా ఆలోచించుటకు ప్రయత్నిస్తే, కొన్ని క్రొత్త నిబంధన వాక్యభాగములలో తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మ ఒకరిని గురించి ఒకరు మాట్లాడు వాస్తవికతను గురించి మనం ఆలోచిస్తాము, తరువాత, యోహాను 17లో, విభిన్నమైన వ్యక్తిత్వములను గురించి ఒకరి"లో" మరొకరు ఉన్నట్లు, మనం కొంత వరకు అర్థం చేసుకోగలిగిన విధంగా ఒకరినొకరు ప్రేమిస్తున్నారని ఆలోచిస్తాము. సంభాషణ విధానము — మాట్లాడుట మరియు మాట్లాడబడుట, మాట్లాడుట మరియు గురించి మాట్లాడుట — ఈ వ్యక్తిత్వము అను ఆలోచనతో ముడిపడియుందని, దేవునిలోని వ్యక్తిత్వముల మధ్య పరస్పర స్వయం-అవగాహన ఉందని అది సూచిస్తుంది. తండ్రి తండ్రి వలె స్వయమును గురించి అవగాహన మాత్రమే కలిగిలేడు, కానీ తండ్రికి సంబంధములో మరియు ఆత్మతో సంబంధములో తనను గురించి తాను అవగాహన కలిగియున్నాడు, అదే విధంగా, కుమారుడు కూడా తండ్రి యొక్క నిత్యుడైన ఏకైక కుమారునిగా తనను గురించి తాను అవగాహన కలిగియున్నాడు. కాబట్టి, "సంభాషించు విధానం" తండ్రి, కుమారుడు, ఆత్మ వ్యక్తిత్వములుగా ఒకరితో ఒకరు కలిగియున్న సంబంధమును వివరిస్తున్నట్లు అనిపిస్తుంది, మరియు వారిలో పరస్పర స్వయం-అవగాహన ఉన్నట్లు అనిపిస్తుంది, అది మరొక ప్రధానమైన త్రిత్వ వేదాంతశాస్త్ర నియమమును తెలుపుతుంది, అది దైవిక కార్యముల ఐక్యత *ఎడ్ ఎక్స్ట్రా* — అనగా లోకముతో ఆయన సంబంధములలో దేవుని కార్యముల ఐక్యత. కాబట్టి, తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ఒకరితో ఒకరు ఒకరిని గురించి ఒకరు మాట్లాడతారు, ఫలితంగా పరస్పర స్వయం-అవగాహన కలిగియున్నారు, కానీ తండ్రి, కుమారుడు పరిశుద్ధాత్మ ఒకే స్వరముతో లోకముతో కూడా మాట్లాడతారు, మరియు మనం ఆ స్వరమును *లోగోస్* అయిన యేసు క్రీస్తులో స్పష్టముగా వింటాము.

### డా. జె. స్కాట్ హోర్రెల్

ఒక ఆలోచనగా ఒక వ్యక్తిని గురించి ఆలోచన ఒక క్రైస్తవ ఆలోచన అయ్యున్నది, మరియు అది త్రిత్వ సిద్ధాంతములో వివృతమవుతుంది. మనం పాత నిబంధనలోనికి వెళ్లునప్పుడు, లేక ఇతర మతములలో కూడా, నేడు మనం మాట్లాడునట్లు "వ్యక్తి" అను ఆలోచన లేదు. బదులుగా, ఒక వ్యక్తి… దానిని మీరు పాత నిబంధనలో *ఇమగో డెయి* మరియు ఇతర విషయములలో చూడవచ్చు. అక్కడే ఆదిమ సంఘ పితరులు తండ్రి ఒక పురుషమూర్తి, కుమారుడు ఒక పురుషమూర్తి అని గుర్తించారు, అనగా ఒకే దేవునిలో ఇద్దరు పురుషమూర్తులు ఉన్నారు. తరువాత తెర్తుల్లు ఇలా అన్నాడు, "ఒకే సారము ఉందికాని, ముగ్గురు

పురుషమూర్తులు ఉన్నారు.” చూడండి, అతడు *పెర్సొన* అను ఒక ల్యాటిన్ పదమును ఉపయోగిస్తున్నాడు, అది ఒక నాటికలో మాస్కును సూచిస్తుంది. సమస్య ఏమిటంటే, ఒకే పురుషమూర్తి పలు మాస్కులు ధరిస్తున్నాడా? ఇక్కడ గ్రీకు పదము *ప్రోసోపోస్*. ఇదే ఆలోచన కొన్నిసార్లు కలిగింది, మరియు పితరులు ఇలా అన్నారు, “అది చాలదు. తండ్రి కుమారుల మధ్యలో దీని కంటే ఎక్కువ ఏదో జరుగుతుంది.” కాబట్టి ఫలితంగా 325లో నైసియా సభ జరిగింది, అది ముఖ్యంగా త్రిత్వ సిద్ధాంతమును రూపొందించుటకు జరిగింది. అక్కడ అది “పురుషమూర్తి” అను పదమును ఉపయోగించదు, కానీ మనం నాల్గవ శతాబ్దము చేరు వరకు దానంతటి వెనుక ఆలోచన మాత్రం కనిపిస్తుంది, మరియు *ప్రోసోపోస్, పెర్సొన* అను పదములు బలమైన పదములు కావు. కుమారుడు, ఇప్పుడు ఆత్మ, మరియు తండ్రి యొక్క వాస్తవికతలో మరింత లోతు ఉంది...ఇక్కడ విషయం ఏమిటంటే, త్రిత్వ సిద్ధాంతము యొక్క జననముతో పశ్చిమ నాగరికతలో పురుషమూర్తి అను ఆలోచన పిండపు స్థాయిలో ఉండినది. కొంత కాలం తరువాత మనం ఖాల్సిడాన్ సభకు చేరతాము — 451లో — , అది క్రీస్తు సిద్ధాంతమును గురించి రెండు స్వభావములు ఉన్నట్లు మాట్లాడుతుంది, సంపూర్ణముగా దైవిక, సంపూర్ణముగా మానవ స్వభావములు ఒకే పురుషమూర్తిలో, ఒకే వ్యక్తిగత అవగాహనలో ఉన్నవి. అయితే “పురుషమూర్తి” అంటే అర్థం ఏమిటి? స్పష్టముగా అక్కడ స్వయం-అవగాహన మరియు “నేను/నీవు” సంబంధం ఒకరితో ఒకరికి ఉంది. ఈ విషయములు వెలుగులోకి వస్తాయి. బోయితస్ ద్వారా మరియు శతాబ్దములుగా పశ్చిమ నాగరికత, వ్యక్తిత్వము అను ఆలోచనతో ఇబ్బందులను ఎదుర్కొన్నది. దానిని తెర్తుల్లు లేక అథనాసియస్ లేక ఖాల్సిడాన్ నిర్వచనం పరిష్కరించింది అని కొందరు అంటారు. కానీ అది నిజం కాదు. అది ఒక మార్పు చెందదగిన ఆలోచన. పదమూడవ శతాబ్దములో, సెయింట్ విక్టర్ కు చెందిన రిచర్డ్, లేక మరి ఎక్కువగా బోనవెంచర్, తండ్రి-కుమారుడు సంబంధమును గురించి మాట్లాడారు, వారి మధ్య ఆ ప్రేమ, ఆ ప్రేమ ఇంకా కొంచెమును నింపుట, కొంచెమును నింపుటను గురించి మాట్లాడారు. అయితే వ్యక్తిత్వము అను ఆలోచన, సంఘ చరిత్రను మనం చూసినప్పుడు కొంచెం వశ్యతను కలిగియుంటుంది.

## ప్రశ్న 7:

## క్రైస్తవులు ముగ్గురు దేవుళ్లను ఆరాధిస్తున్నారని కొందరు వారిని ఎందుకు నిందిస్తారు?

కొందరు త్రిత్వములోని "త్రియేకత"ను "త్రి దైవములు" అను బహు దేవతారాధన రూపముతో అపార్థము చేసుకుంటారు త్రిదేవతారాధన అంటే ముగ్గురు దేవుళ్లను ఆరాధించుట అని అర్థం. త్రియేక సిద్ధాంతమునకు భిన్నంగా, త్రిదేవతారాధన "సారము" మరియు "పురుషమూర్తి" మధ్య ఉన్న భిన్నత్వమును తెలుపదు. బదులుగా, ప్రతి వ్యక్తికి సొంత సారము ఉందని అది ఊహిస్తుంది. అయితే త్రిత్వము అను క్రైస్తవ సిద్ధాంతములో, ముగ్గురు దైవిక వ్యక్తిత్వములు ఒకే దైవిక సారములో ఉనికిలో ఉంటారు. క్రైస్తవులు ముగ్గురు దేవుళ్లను ఆరాధిస్తున్నారని కొందరు వారిని ఎందుకు నిందిస్తారు?

**డా. థామస్ ఆర్. శ్రైనర్**

క్రైస్తవులు ముగ్గురు దేవుళ్లను ఆరాధిస్తారని కొందరు ఆలోచించుటకు కారణం, వారు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మలను సమానముగా ఆరాధించాలని విన్నప్పుడు, వారు ముగ్గురు విభిన్నమైన పురుషమూర్తులు అయితే, ముగ్గురు విభిన్నమైన దేవుళ్లు ఉన్నట్లే కదా అని చెప్పుట తప్ప వారికి మరొక ఆస్కారం ఉండదు. అయితే క్రైస్తవ సిద్ధాంతములోని అద్భుతము, మన విశ్వాసములోని మర్మము ఏమిటంటే, ముగ్గురు పురుషమూర్తులు సమానంగా పంచుకొను ఒకే దేవుడు, ఒకే సారము, ఒకే వ్యక్తి ఉన్నాడు. లేఖనములను చదువునప్పుడు ఇది చాలా స్పష్టమవుతుంది, ఎందుకంటే ఒకే ఒక్క దేవుడు ఉన్నాడని పాత నిబంధనలో మనం చదువుతాము. ఉదాహరణకు యెషయా దీనిని గురించి చాలా స్పష్టముగా మాట్లాడుతున్నాడు. క్రొత్త నిబంధన రచయితలు కూడా దీనిని ఉద్ఘాటిస్తున్నారు. అపొస్తలుడైన పౌలులో కూడా మనము దీనిని చూస్తాము. యేసు బోధనలలో దీనిని చూస్తాము. ప్రకటన గ్రంథములో దీనిని చూస్తాము. అయితే అదే సమయములో, యేసు సంపూర్ణంగా దేవుడు, పరిశుద్ధాత్మ సంపూర్ణంగా దేవుడు, మరియు తండ్రి సంపూర్ణంగా దేవుడు అని ఈ రచయితలు ఉద్ఘాటిస్తారు. కాబట్టి, క్రైస్తవ బోధనలో మనమేమి కనుగొంటాం అంటే, ముగ్గురు భిన్నమైన పురుషమూర్తులు, ముగ్గురు భిన్నమైన వ్యక్తిత్వములు ఉన్నారుగాని, ఒకే సారము, ఒకే ఉనికి ఉన్నారు. ఇది ముగ్గురు దేవుళ్లు ఉన్నారని చెప్పుట వంటిది కాదు. కాబట్టి, మన త్రిత్వ సిద్ధాంతమును నిర్దేశించు వింత, తత్వశాస్త్ర ప్రభావములను తెచ్చుటకు బదులుగా స్వయంగా లేఖన బోధనను అనుసరించునట్లు మనం జాగ్రత్త వహించాలి.

**డా. స్టీఫెస్ జే. వెల్లుమ్**

కొన్నిసార్లు క్రైస్తవులు ముగ్గురు దేవుళ్లను ఆరాధిస్తారని నిందను ఎదుర్కొంటారు. దీనికి కారణం మనం చాలా బలంగా తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మను ఉద్ఘాటించుట అని నేను అనుకుంటాను. లేఖనము తండ్రి దేవుడని బోధిస్తుంది, అదే సమయములో కుమారుడు కూడా దేవుడని బోధిస్తుందని గుర్తించకుండా మీరు క్రొత్త నిబంధనను అర్థం చేసుకోలేరు. యోహాను 1వ అధ్యాయమును గురించి ఆలోచించినప్పుడు: “ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను” — తండ్రితో ఆయన సంబంధమును గురించి మాట్లాడుతూ — “వాక్యము దేవుడై యుండెను.” కాబట్టి కుమారునిగా గుర్తించబడిన వాక్యము దేవుడైయున్నాడని మనకు నిశ్చయత ఉంది. పరిశుద్ధాత్ముడు దేవుడు అని చెప్పు ఇతర వాక్యభాగములు కూడా ఉన్నాయి. దీనికి అత్యంత సుపరిచితమైన ఉదాహరణ అపొ. 5లో ఉంది, అక్కడ అపొస్తలుడైన పేతురు అననీయ సప్పీరాలను గురించి మాట్లాడుతూ, వారు దేవునికి విరోధముగా పాపము చేశారని పరిశుద్ధాత్మతో అబద్ధమాడారని చెప్పాడు, కాబట్టి పరిశుద్ధాత్మ మరియు దేవుని పేరు మార్చి చేర్చి ఉపయోగించబడింది, కాబట్టి తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ముగ్గురు దేవుడే అని లేఖనము బోధిస్తుంది. ఇప్పుడు, మీ యొద్ద ఈ నిశ్చయత ఉన్నప్పుడు, సహజంగానే ప్రజలు మనం ముగ్గురు దేవుళ్లను గురించి మాట్లాడుతున్నాము అనుకుంటారు. వాస్తవానికి, కొందరు క్రైస్తవుల మీద ఈ నింద వేశారు. విశేషంగా, నేటి ఇస్లాం మతం వారు క్రైస్తవ్యము మీద ఈ నింద వేస్తారు. ఇస్లాం మతస్థులతో మాటలాడునప్పుడు వారు, త్రిత్వము గూర్చిన క్రైస్తవ దృక్పథము ముగ్గురు దేవుళ్లను లేక త్రిదేవవాదమును ధృవపరచుచున్నదని తరచుగా చెబుతుంటారు. సంఘ చరిత్రలో ఎవరైనను ఎప్పుడైనను దీనిని ధృవపరచలేదు ఎందుకనగా, తండ్రి దేవుడైయున్నాడు, కుమారుడు దేవుడైయున్నాడు, మరియు పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడను ధృవీకరణమునకు ప్రక్కపక్కనే, దేవుడు ఒక్కడే అనే ధృవీకరణము ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథం వరకు కనబడుచున్నది. దేవుడొక్కడే, వేరొక దేవుడు లేడు అని చెప్పుట ద్వారా మాత్రమే దేవుని యొక్క సంపూర్ణ ప్రత్యక్షతను మనం అర్థం చేసుకోగలము కాబట్టి ఒకే సజీవుడైన సత్య దేవుడు ఉన్నాడు. ఆ ఒక్క దైవత్వములో తండ్రి, కుమారుడు, ఆత్మ పాలుపంచుకుంటారు. వారు ఒక్క దేవత్వములో ముగ్గురు పురుషమూర్తులుగా ఉనికి కలిగి *“జీవించుచున్నారనేది” సంఘము ప్రయోగించుచుండిన* భాషయైయుండినది గనుకే మనము ముగ్గురు దేవుళ్లున్నారని ధృవపరచటము — దేవుడొక్కడే, అయినప్పటికీ పురుషమూర్తులు ముగ్గురు — లేఖనములలో మనకు బోధింపబడుచు, సంఘము చేత

ధృవీకరించబడుచున్న విషయాలే, మతపరంగా ఈ విషయంలో మనతో పోటీపడుచున్న వారందరిలో నుండి మనలను నిజమైన ప్రత్యేకమైనవారిగా ప్రదర్శించుచున్నవి.

## ప్రశ్న 8:

## దేవుని దైవిక త్రిత్వము దేవుని సరళత సిద్ధాంతమును ఉల్లంఘించదు అని మనం ఎందుకు నమ్ముతాము?

త్రిదైవవాదము దైవిక సరళతను — దేవుడు విడదీయజాలనివాడు అను విషయమును — ఉల్లంఘిస్తుందిగాని దేవుని త్రిత్వ సిద్ధాంతము ఉల్లంఘించదు. దేవుడు ముగ్గురు దైవిక *పురుషమూర్తులు అయ్యున్న* ప్పటికీ, ఆయన ఒకే దైవిక *సారం* అయ్యున్నాడు అని మనం గ్రహించు వరకు దీనిని అర్థం చేసుకొనుట కష్టమవుతుంది. ఆయన సారమును భాగములుగా విభజించలేము. ఆయన విడదీయజాలనివాడు. కాబట్టి, మనం త్రిత్వము మరియు త్రిదైవవాదము మధ్య తికమక పడకూడదు. దేవుని దైవిక త్రిత్వము దేవుని సరళత సిద్ధాంతమును ఉల్లంఘించదు అని మనం ఎందుకు నమ్ముతాము?

**రెవ. వలెరి జడోరొజెని, అనువాదము**

దేవుని సరళత అనునది చాలా ఆసక్తికరమైన ఆలోచన ఎందుకంటే, ఒక వైపున, దేవుడు ఊహకు అందనివాడని బైబిలు చెబుతుంది. అంటే, ఒక మనుష్యుడు ఆయనను సమీక్షించలేడు, ఆయనను పూర్తిగా అర్థం చేసుకోలేడు. మరొక వైపు, వేదాంతశాస్త్రములో దేవుని "సరళత" ఉంది. మనకు తెలిసియున్న విధముగా, దేవుడు తనను తాను త్రిత్వముగా బయలుపరచుకున్నాడని మనం అనవచ్చుగాని, ఈ ముగ్గురు పురుషమూర్తులు ఒక్కరే — వారికి ఒకే సారము ఉంది. అనగా, మనం "భాగములు" అని పిలచువానిగా ఆయనను విడదీయుట సాధ్యము కాదు. మనం ఏదైనా సృష్టింపబడిన దానిని తీసుకుంటే, దానిలో పలు భాగములు ఉంటాయి. ఒక ద్రావణములో నీరు, మరొకటి ఉంటాయి; దానిలో అనేక అణువులు ఉంటాయి. దేవుడు ఒక్కడే. ఈ భావనలో ఆయన సరళమైనవాడు.

**రెవ. డా. పౌల్ ఆర్. రాబే**

మొదటి పురుషమూర్తియైన దేవుడు ఎల్లప్పుడూ ఆయన కుమారునికి తండ్రిగా ఉన్నాడు, ఆయన కుమారుడు ఎల్లప్పుడూ ఆయన తండ్రికి కుమారునిగా ఉన్నాడు. ఇది అది నుండి ఇలానే ఉంది. ఇంకా ఎల్లప్పుడూ తండ్రి ఆత్మ మరియు

కుమారుని ఆత్మ ఉన్నారు, మరియు ఈ ముగ్గురు విడదీయలేనివారు. వారు ఎల్లప్పుడూ కలిసి ఉన్నారు. ఒకరితో ఒకరు మాత్రమే కాదు, కానీ చాలాసార్లు, కుమారుడు తండ్రిలో ఉన్నాడని చెప్పవచ్చు; తండ్రి కుమారునిలో ఉన్నాడని చెప్పవచ్చు. వారు ఒకరిలో ఒకరు విలీనమైయున్నారు కాబట్టి, వారు ముగ్గురు భిన్నమైన దేవుళ్లు కారు. ఒకే ఒక్క దైవత్వం ఉన్నది, ఒకే దైవిక స్వభావం ఉన్నది, అది విడదీయజాలనది, ముగ్గురు పురుషమూర్తులు ఉన్నారు.

**ది వెరీ రెవ. డా. జస్టిస్ టేర్రి**

మత్తయి 10వ అధ్యాయము వంటి స్థలమును మీరు చూస్తే, నా నామమందు నా శిష్యులలో ఒకరిని ఎవరు చేర్చుకొందురో వారు నన్ను చేర్చుకుంటారు, నన్ను పంపినవానిని చేర్చుకుంటారు అని యేసు చెప్పుట మీరు వింటారు. కాబట్టి, అక్కడ మనం చూచునది — వారిలో దేవుని ఆత్మ కలిగియున్న శిష్యులు — శిష్యుని చేర్చుకొనుట మాత్రమే కాదుగాని, వారు దేవుని కుమారుని చేర్చుకుంటారు. వారు దేవుని కుమారుని చేర్చుకున్నప్పుడు, వారు తండ్రిని చేర్చుకుంటారు. స్పష్టముగా వారు ముగ్గురు వేర్వేరు ప్రజలు కారు. ఒకే దేవుడు ముగ్గురు పురుషమూర్తులలో ఉన్నాడు. ఇక్కడ మనం కొంచెం సంక్లిష్టతను ఎదుర్కొంటున్నామని నాకు తెలుసు. నేను ఆరంభమునకు తిరిగి వెళ్తున్నాను, కానీ ఏమి చెప్పదలచానంటే, ముగ్గురు పురుషమూర్తులలో ఒకే దేవుడు ఉన్నాడు — తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ.

దైవిక ఏకత్వము మరియు దైవిక త్రిత్వములోని కొన్ని ప్రాముఖ్యమైన విషయములను విశదీకరించుట ద్వారా మనం త్రిత్వము యొక్క పరిచయమును చూశాము కాబట్టి, ఈ సిద్ధాంతము యొక్క అంతిమ భాగమును చూద్దాము, అది దైవత్వములోని ముగ్గురు పురుషమూర్తులలో ఉన్న దైవిక ఐక్యత.

## దైవక ఐక్యత

చరిత్ర అంతటిలో, దైవత్వములోని పురుషమూర్తులు ప్రతి విషయములోను సమానులని తరచుగా అర్థం చేసుకున్నారు. వారిలో ప్రతి ఒక్కరు సృష్టింపబడనివారు, ఒకే విధమైన సామర్థ్యతలు, లక్షణములు కలిగియున్నారు. వారు శక్తిలోను మహిమలోను సమానులు. నిత్యత్వము నుండి ఇలానే ఉన్నది. అయితే ఈ దైవిక ఐక్యత ఎలా కనిపిస్తుంది?

## ప్రశ్న 9:

## దేవుడు నిత్యము నుండి త్రిత్వములో ఉనికిలో ఉన్నాడా?

దేవుడు సృష్టింపబడనివాడు, నిత్యుడు అని క్రైస్తవులందరు నమ్ముతారు. దేవుడు ఉనికిలో లేని సమయము లేనేలేదు. ఆయన ఆల్ఫా ఒమేగా అయ్యున్నాడు, అది అంతము అయ్యున్నాడు. అయితే దేవుడు ఎల్లప్పుడూ తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మగా ఉనిలో ఉన్నాడా? మరొక మాటల్లో, దేవుడు నిత్యము నుండి త్రిత్వముగా ఉనికిలో ఉన్నాడా?

### డా. కార్ల్ ఆర్. ట్రూమాన్

ఆయన ఎల్లప్పుడూ త్రిత్వములో ఉనిలో ఉన్నాడా లేదా అనునది దేవుని సిద్ధాంతములో ఒక ప్రశ్న. ఇది సంక్లిష్టమైన ప్రశ్న. దీనికి క్లుప్త జవాబు, అవును. దేవుడు నిత్యుడు మారనివాడు, అంటే ఆయన ఉనికి కాలక్రమంలో మారదు, ఆయన ఉనికి త్రిత్వ ఉనికి, కాబట్టి, ఆయన ఎల్లప్పుడూ త్రియేక దేవునిగా ఉన్నాడు... క్రమబద్ధముగా, దేవుని నిత్య త్రిత్వ స్వభావము చాలా ప్రాముఖ్యమైయున్నది, ఎందుకంటే ప్రేమ దేవుని సారములో భాగమైయున్నదని, ప్రేమ దేవుని యొక్క నిత్య లక్షణమని మనం వాదిస్తే, ప్రేమ అనునది సంబంధ లక్షణమని మనం గుర్తుంచుకోవాలి. ప్రేమ వ్యక్తుల మధ్య జరుగుతుంది, కాబట్టి, దేవుడు నిత్యమైన ప్రేమగా ఉండుటకు పలు వ్యక్తిత్వములు కలిగియుండుట ప్రాముఖ్యమైయున్నది.

### రెవ. పెర్మస్ పియరీ

దేవుడు ఎల్లప్పుడూ ఉన్నవానిగా ఉన్నాడు, అనగా ఆయన ఎల్లప్పుడూ ఒకే దేవుడు ముగ్గురు పురుషమూర్తులుగా ఉన్నాడు. కాబట్టి, దేవుడు ఎల్లప్పుడూ పరిపూర్ణమైన సహవాసము కలిగియున్నాడని మనం చెప్పవచ్చు; ఆయన ఎల్లప్పుడూ పరిపూర్ణమైన ప్రేమలో ఉన్నాడు. యోహాను 1: “ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను.” అది ఇలా చెబుతుంది — దేవుడు ఎల్లప్పుడూ ఉన్నాడు, ఆయన తనను తాను వ్యక్తపరచుకున్న విధంగా ఎల్లప్పుడూ ఉన్నాడు, అది త్రిత్వము.

## ప్రశ్న 10:

## క్రీస్తు సృష్టించబడినవాడా లేక ఎల్లప్పుడూ ఉనికిలో ఉన్నాడా?

దేవుడు ఎల్లప్పుడూ త్రిత్వముగా ఉనిలో లేడని వాదించుటకు త్రిత్వ-విరోధులు కొన్నిసార్లు కొలస్సీ. 1:15ను ఉల్లేఖిస్తారు. క్రీస్తు సర్వసృష్టికి ఆదిసంభూతుడు/జ్యేష్ఠ పుత్రుడు అని ఈ వచనం చెబుతుంది. క్రీస్తు "జన్మించినవాడు" కాబట్టి, తండ్రి వలె కాకుండా, ఆయన ఉనికి తరువాత ఆరంభమైయుంటుంది అని వారు వాదిస్తారు. ఆయన తండ్రికి సమానమైన సృష్టింపబడని దైవిక పురుషమూర్తిగాక, సృష్టింపబడిన దైవిక పురుషమూర్తి అని వారు నమ్ముతారు. క్రీస్తు సృష్టించబడినవాడా లేక ఎల్లప్పుడూ ఉనికిలో ఉన్నాడా?

### డా. కార్ల్ ఆర్. ట్రూమాన్

మనం పాత నిబంధనను చూసినప్పుడు, క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఉనికిని గురించిన గురుతులను మనం అక్కడ చూడవచ్చు. అయితే, ఒక అభ్యంతరం ఏమిటంటే, పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రికలో క్రీస్తు "స్వరసృష్టికి ఆదిసంభూతుడు" అని సంబోధిస్తాడు. అవును, మీరు "ఆదిసంభూతుడు" అను పదమును చూసి, దానిని పాత నిబంధనలో చూచుటకు ప్రయత్నిస్తే, "ఆదిసంభూతుడు" అను పదము కాలక్రమ ప్రాధాన్యతను గురించిన వ్యాఖ్య కాదని గమనిస్తారు. దీనిని మనం "సత్తాశాస్త్ర" ప్రాధాన్యత లేక ఆధిపత్యం అని పిలవవచ్చు. కాబట్టి, ఉదాహరణకు, మోషే ఫరో యొద్దకు వెళ్లినప్పుడు, అతడు ఇశ్రాయేలు ప్రజలను దేవుని యొక్క జ్యేష్ఠ పుత్రులు అని పిలుస్తాడు, దీని అర్థం వారు భూమి మీద మొదటి గోత్రమని కాదుగాని, వారు దేవుని దృష్టిలో ఉన్నతమైనవారని అర్థం. కాబట్టి, వ్యాఖ్యానపరంగా, కుమారుని యొక్క నిత్యత్వము విషయములో కొన్ని సవాళ్లు తలెత్తినప్పటికీ, మీరు వాక్యభాగమును చూసినప్పుడు, కొలస్సీ పత్రికలోని ఆ వాక్య భాగమును చూసినప్పుడు, త్రిత్వ-విరోధులు దానికి ఇచ్చుటకు ప్రయత్నించు ప్రాధాన్యత దానిలో ఉన్నట్లు కనిపించదు.

### డా. లిస్ కహిక్

కొలస్సీ పత్రిక మొదటి అధ్యాయం, 1:15-17ను మనం చూసినప్పుడు … యేసు క్రీస్తు దేవుని స్వరూపముగా ఎలా ఉన్నాడో పౌలు వివరిస్తున్నాడు. ఆయన తండ్రియైన దేవునికి ప్రాతినిధ్యం వహిస్తాడు. పౌలు ఇక్కడ యేసును గురించి ఆయన సృష్టియంతటిలో ఆదిసంభూతుడు అని పిలుస్తాడు, అది ఒక విధంగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనలను ఇబ్బందిపెట్టవచ్చు, ఎందుకంటే యేసు సృష్టింపబడినవారిలో ప్రథముడు అన్న భావనను పౌలు ఇస్తున్నట్లు అనిపించవచ్చు. ఉదాహరణకు, ఆదిమ సంఘములో ఏరియస్ దీనినే వాదించాడు — యేసు సృష్టిలో ప్రథముడు. పౌలు ఇక్కడ అలా అనుట లేదు. పౌలు ఉపయోగించన భాష, పాత నిబంధనలో ఇశ్రాయేలు దేవుని జ్యేష్ఠ కుమారుడు అని పిలువబడిన విధానమును ఉపయోగిస్తుంది. యేసు ఇప్పుడు దేవుడు ప్రజలను రక్షించు మార్గముగా, లోకమును రక్షించు మార్గముగా ఉన్నాడు. కాబట్టి యేసు ఇప్పుడు తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు రక్షణను సాధించు మార్గమునకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తరువాత పౌలు యేసును సృష్టితో జతపరుస్తున్నాడు. ఆయన*యందు,* సృష్టి జరిగింది, ఆయన *ద్వారా* సృష్టి నిలబడుతుంది, ఉనికిలో ఉంది, కొనసాగుతుందని గమనించండి. కాబట్టి, కొలస్సీ పత్రికలోని ఆ అందమైన వాక్యభాగములో పౌలు దీనినే చెబుతున్నాడు. 1 కొరింథీ. 8వ అధ్యాయములో మరొక వాక్యభాగం ఉంది, అక్కడ పౌలు తండ్రియైన దేవుడు మరియు ప్రభువైన యేసు క్రీస్తును గురించి మాట్లాడతాడు. మరొకసారి, యేసు తక్కువ దైవమని, దేవదూతలలో ఒకరిని పోలియున్నాడని అతడు సూచించుట లేదు. తండ్రి మరియు కుమారులు ఇరువురు మన ఆరాధనకు అర్హులని, వారు పరిశుద్ధాత్మతో కలిసి రక్షణను సంపాదిస్తున్నారని అతడు స్థాపించాడు. ఇక్కడ 8వ అధ్యాయములో, 1 కొరింథీ 10వ అధ్యాయములో కూడా నేపథ్యము, విగ్రహారాధన అను పాపముతో వ్యవహరిస్తుంది. ఈ కొరింథీయులు విగ్రహారాధన చేయుటకు చాలా దగ్గరగా సమీపించియున్నారు, వారి పాత మార్గములకు తిరిగి వెళ్తున్నారు, కాబట్టి పౌలు వారి కొరకు ఈ మాటలను చెబుతున్నాడు, "మనకు ఒకే దేవుడు మరియు ఒకే ప్రభువు కలడు," మరియు ఆ ప్రభువు యేసు. ఈ భాష సూటిగా పాత నిబంధనలో నుండి వెలువడుతుంది, అది ఆరాధన భాష. కాబట్టి, కొరింథీయులు తండ్రియైన దేవుని, కుమారుడైన దేవుని ఆరాధించాలని, ఆ విధంగానే సృష్టిలో యేసు భాగమైయున్నాడని నిశ్చయత కలిగియుండగలమని, యేసు దేవుడని, ఆయన ఎల్లప్పుడూ దేవుడైయున్నాడని నిశ్చయత కలిగియుండగలమని పౌలు కోరుచున్నాడు, మరియు ఆదిమ క్రైస్తవ రచయితలలో ఒకరైన పౌలు ఈ వాస్తవమును స్థిరపరుస్తున్నాడు.

**డా. గ్యారెత్ కాక్రెల్**

కొలస్సీ వాక్యభాగము, 15వ వచనములో, ఆయన సర్వసృష్టిలో ఆదిసంభూతుడు అని పిలువబడినాడు. దీనికి ఆయన సృష్టింపబడినాడని అర్థం కాదు. అనగా ఆయన రాకుమారుడు, సార్వభౌముడు, తుదకు వారసుడని అర్థం. సమస్తమును

ఆయన ద్వారా మాత్రమే గాక, ఆయన *కొరకు* — ఆ వాస్తవము, అది ఆశ్చర్యమును కలిగించు విషయం — సృజింపబడినవని, ఆయనయందు సమస్తమును ఉన్నవని కూడా పౌలు చెబుతున్నాడు. మనము హెబ్రీ పత్రిక యొక్క ఆరంభ వచనములను చూస్తే, అవి చెప్పు మొట్టమొదటి విషయం ఏమిటంటే, అది "సృష్టి" అని చెప్పుటకు ముందే, దేవుడు ఆయనను "సమస్తమునకు వారసునిగా" నియమించాడని చెబుతుంది. అక్కడ దేవుని కుమారునిగా, ఆ కుమారత్వమునకు ఫలితంగా స్వాభావికంగానే వారసత్వం ఆయనకు కలిగింది అనే భావన ఉంది. నీవు కుమారుడవైన యెడల, వారసునివి. కాబట్టి, కుమారునిగా, ఆయన దేవుని సంపూర్ణ ప్రత్యక్షతగా ఉండి, సృష్టిలో దేవునితో పూర్తిగా గుర్తింపబడతాడు, సమస్తమునకు వారసునిగా ఉన్నాడు...కాబట్టి, ఆయన నరావతారము ద్వారా, సిలువ మీద ఆయన విమోచన కార్యము ద్వారా, తండ్రి కుడిపార్శ్వమున తన స్థానమును తీసుకొనుట ద్వారా కుమారత్వము కార్యము చేయుట వలన ఆయన సృజించిన సమస్తమునకు వారసునిగా ఆయన ప్రవేశిస్తాడు.

## ప్రశ్న 11:

## క్రొత్త నిబంధనలో ఉన్న త్రిత్వ నియమములు పరిశుద్ధాత్మ దైవత్వములోని ఇతర సభ్యులతో సమానముగా ఉన్నాడని చూచుటలో మనకు ఎలా సహాయం చేస్తాయి?

త్రిత్వములోని రెండవ పురుషమూర్తియైన యేసు క్రీస్తు తండ్రియైన దేవుని వలెనే సృష్టింపబడనివాడు నిత్యుడు అని లేఖనములు స్పష్టముగా చెబుతాయి. ఆయన శక్తిలోను మహిమలోను తండ్రికి సమానుడు, దైవత్వములోని లక్షణములన్నిటిని సమానముగా పంచుకొనుచున్నాడు. పరిశుద్ధాత్మ విషయములో కూడా ఇదే నిజమైయున్నది. వాస్తవానికి, లేఖనములో కనిపించు ప్రతి త్రిత్వ నియమము త్రిత్వములో పరిశుద్ధాత్మ తండ్రి కుమారులతో కలిసి సమానమైన సభ్యుడు అని ప్రస్తావిస్తాయి. క్రొత్త నిబంధనలో ఉన్న త్రిత్వ నియమములు పరిశుద్ధాత్మ దైవత్వములోని ఇతర సభ్యులతో సమానముగా ఉన్నాడని చూచుటలో మనకు ఎలా సహాయం చేస్తాయి?

### డెన్నిస్ ఇ. జాన్సన్

పరిశుద్ధాత్ముడు సంపూర్ణంగా దేవుడు మరియు సంపూర్ణంగా వ్యక్తిగతమైనవాడని అర్థం చేసుకొనుటలో క్రొత్త నిబంధనలోని త్రిత్వ నియమాలు మనకు సహాయం చేస్తాయి. రెండు ఉదాహరణలను తీసుకుంటే, గొప్ప ఆజ్ఞలో, తండ్రి కుమారా పరిశుద్ధాత్మ నామములో ప్రజలకు బాప్తిస్మమియ్యమని యేసు మనకు ఆజ్ఞాపించుచున్నాడు. ఒకే నామము — తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ

— కాబట్టి, మనకు ఒకే దేవుడు, ముగ్గురు పురుషమూర్తులు ఉన్నారు. ఇక్కడ యేసు యాజకులుగా అహరోను కుమారులు ఇవ్వవలసిన ఆశీర్వాదమును, పాత నిబంధనలో ఇశ్రాయేలును దీవించవల్సిన విధానమును, మనకు బాగా తెలిసిన ఆ ఆశీర్వాదమును ప్రతిధ్వనిస్తున్నాడు: "యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక; యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి ... యెహోవా నీమీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు [ఆయన] సమాధానము కలుగజేయును గాక." తరువాత సంఖ్యాకాండము 6లో ఆ వ్యాఖ్య, "అట్లు వారు [నా ప్రజల]మీద నా నామమును ఉచ్చరిం[చవలెను]." చూడండి, మనం దేవుని పేరును ఉపయోగిస్తున్నాము, ఇప్పుడు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ నామమున ఆయనకు చెందియున్నామని చెబుతున్నాము. కాబట్టి, ఆత్మ సంపూర్ణంగా దైవికమైనవాడని, తండ్రి కుమారులతో సమానుడని, సంపూర్ణ వ్యక్తిత్వమని, తండ్రి కుమారుల కంటే తక్కువవాడు కాడని మనం చూస్తాము. లేకపోతే 2 కొరింథీ. 13వ అధ్యాయం చివరిలో పౌలు ఇచ్చిన ఆశీర్వాదమును మనం చూస్తే: "ప్రభువైన యేసు క్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్మ సహవాసమును..."మరొకసారి త్రియేక దేవుని నామమున ఆశీర్వాదము ఇవ్వబడింది, కుమారుని అర్పణ ద్వారా కృప మనకు ఇవ్వబడింది ... తండ్రియైన దేవుని ప్రేమ ద్వారా ప్రేరేపించబడింది, ఆయన మనతో సహవాసము చేయుచుండగా, మనతో పాలుపంచుకొనుచుండగా పరిశుద్ధాత్మ ద్వారా మనకు అనువర్తించబడింది. కృపలో కుమారుడు మన కొరకు సాధించిన దానిని ఆయన మన హృదయములకు అందిస్తాడు, తండ్రి మన కొరకు ప్రేమతో దీనినే ఉద్దేశించియున్నాడు.

## డా. స్టీవ్ మెక్కిన్నేస్

క్రొత్త నిబంధనలో, సువార్తలలో, పత్రికలలో కూడా అనేక ప్రాముఖ్యమైన త్రిత్వ నియమాలు ఇవ్వబడినవి, ఈ క్రొత్త నిబంధన రచయితలు, అపొస్తలులు, క్రీస్తునందు దేవుని కార్యమును ఎలా అర్థం చేసుకున్నారో తెలుసుకొనుటలో అవి మనకు సహాయం చేస్తాయి...మత్తయి సువార్త చివరిలో యేసు ఇచ్చిన ఒక ఆజ్ఞ ఉంది, వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి అని ఆయన చెబుతున్నాడు, తరువాత తండ్రి, కుమారుడు పరిశుద్ధాత్మ నామమున బాప్తిస్మమియ్యుడి అని చెబుతున్నాడు — ఇది చాలా నియమాత్మకముగా ఉంది. పౌలు తన పత్రికలలో కూడా ఇదే విషయమును తరచుగా మాట్లాడుతూ, దేవుడు, కుమారుడు, ఆత్మను గురించి చాలా నియమాత్మకముగా మాట్లాడతాడు. క్రైస్తవులముగా వేదాంతవేత్తలుగా ఈ నియమాలు మనలను ఏమి చేయుటకు బలపరుస్తాయంటే,

అపొస్తలులు మనకు త్రియేక దేవుని కార్యమును బోధిస్తున్నారని, తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ సృష్టిలో కార్యము చేసిన విధంగానే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ రక్షణలో కూడా కార్యము చేస్తున్నాడని మనం అర్థం చేసుకోవాలి. ఇది ఆత్మను గురించి మనకేమి చెబుతుందంటే, దేవుని కార్యములో, దేవుని వ్యవస్థలో ఆత్మ చాలా ప్రాముఖ్యమైన భూమికను పోషిస్తాడు. ఆయన సృష్టిస్తాడని దేవుడు నిర్ధారించుకున్నప్పుడు, తండ్రి కుమారుడు మాత్రమే కాదు, ఆదికాండములో ఆత్మ ఉదాహరణకు జలముల మీద అల్లాడుటను కూడా మనం చూస్తాము. నరావతారములో, తండ్రి కుమారుని పంపుట మరియు కుమారుడు స్త్రీ మూలముగా జన్మించుట మాత్రమే కాదుగాని, ఆత్మ మరియను ఆవరించుట వలన ఆమె గర్భం ధరించి కుమారుని కన్నది. యేసు సిలువ వేయబడు విషయానికొస్తే, ఆయన తన ఆత్మను అప్పగించుచున్నాడు. ఆయన తన ఆత్మను ఇస్తున్నాడు, ఆత్మను అప్పగించుచున్నాడు. కాబట్టి, ఈ నియమాలన్నిటిలో క్రీస్తునందు దేవుని కార్యము యొక్క సారాంశం ఉంది, అది లోకమును తనతో సమాధానపరచుకొనుట అయ్యున్నది, మరియు ఆత్మ దేవుని కార్యము యొక్క ప్రతి విషయములో — సృష్టి, ప్రత్యక్షత, నరావతారం, తుదకు మన వ్యక్తిగత రక్షణ, మన పునరుజ్జీవనము — క్రియాశీలముగా ఉన్నాడు.

**డా. ఉచె అనిజర్**

క్రొత్త నిబంధనలో చాలా స్పష్టముగా తండ్రి, కుమారుడు మరియు ఆత్మను కలిపి మాట్లాడు వ్యాఖ్యలు చాలా తక్కువ ఉన్నాయి. ఉదాహరణకు, వాటిలో ఒకటి 1 పేతురు 1వ అధ్యాయములో ఉంది. అయితే అత్యంత ప్రాముఖ్యమైన వ్యాఖ్యను మత్తయి 28వ అధ్యాయములో చూస్తాము. అది గొప్ప ఆజ్ఞ, మరియు యేసు "తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు" నామమున — ఒకే నామము — బాప్తిస్మమియ్యమని చెబుతున్నాడు.కాబట్టి, మనం ఒకే నామమున బాప్తిస్మమిచ్చినప్పుడు, మనం తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మకు ఘనతను ఇస్తున్నాము. ఇప్పుడు, ఆత్మ తండ్రి కాని యెడల, లేక సమానముగా ఆత్మ పురుషమూర్తి కాకపోతే, సంఘ భవిష్యత్తులోనికి బాప్తిస్మమిచ్చుట, ఈ దైవికముకాని ఉనికి చేర్చబడియున్న ఏక నామములోనికి బాప్తిస్మమిచ్చుట వింతగా ఉంటుంది. కాబట్టి, తండ్రి కుమారునితో పాటుగా ఆత్మకు ఘనత ఇవ్వబడుతుందని, అది తగనిది కాదని — యేసు ఆజ్ఞాపిస్తుంటే అది నిజముగా తగనిది కాదు — ఆత్మను ఆరాధించుట తగని పని కాదని మత్తయి 28లోని బాప్తిస్మ నియమములో నుండి మనం కనుగొనవచ్చని నేను భావిస్తున్నాను. కాబట్టి, దీని అర్థం ఏమిటి? ఆత్మ దేవుడని దీని అర్థం. అలాగే

సరియైన క్రైస్తవ పరిశుద్ధాత్మ వేదాంతశాస్త్రముగా ఉండగోరు ప్రతి పరిశుద్ధాత్మ వేదాంతశాస్త్రము ఆత్మకు కూడా తండ్రి కుమారునికి తగిన అదే ఘనత ఇవ్వబడుతుందని గుర్తించాలి.

**రెవ. డా. సైమస్ విబర్ట్**

లేఖనములో కనీసం రెండు చోట్ల త్రిత్వ నియమాలు చాలా స్పష్టముగా ఇవ్వబడినవి, మరియు పరిశుద్ధాత్మ వేదాంతశాస్త్రమును అర్థం చేసుకొనుటలో అవి మనకు సహాయం చేస్తాయి. మొదటిది మత్తయి సువార్త యొక్క చివరిలో ఉంది, దానిని గొప్ప ఆజ్ఞ అంటారు, అక్కడ సర్వలోకమునకు వెళ్లి తండ్రి, కుమారుడు పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మమియ్యమని మనకు ఆజ్ఞ ఇవ్వబడింది, ఆ బాప్తిస్మ నియమము తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మ అను ఒకే నామములో బాప్తిస్మమియ్యవలెనని చెబుతుంది, ఆ ముగ్గురు పురుషమూర్తులు కలిసి దైవత్వము అయ్యున్నారు — త్రిత్వము. ఆ ఆజ్ఞ యొక్క ఉద్దేశ్యమును గురించి ఇంకా చాలా విషయాలు చెప్పాలిగాని, 2 కొరింథీ చివరిలో ఉన్న "కృప" అని సుపరిచితమైన ప్రార్థనను కూడా మనస్సులో ఉంచుకొనుట మంచిది: "ప్రభువైన యేసు క్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండునుగాక." మరొకసారి, ఇక్కడ త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు కలిసి ఉన్నారు — దేవుని కృప, పరిశుద్ధాత్మ కార్యము, కుమారుని కార్యము — ఒకే దేవుడు ముగ్గురు పురుషమూర్తులలో ఉనికిలో ఉన్నాడని మనము తెలుసుకొనుటకు అందరు కలిసి పని చేస్తున్నారు.

## ముగింపు

త్రిత్వమునకు పరిచయములో, మనం దైవిక అద్వితీయతను చూశాము — అనగా దేవుడు ఒకే సారము కలిగియున్నాడు. దైవిక త్రియేకతను కూడా మనం చర్చించాము — దేవుడు ఒకే దైవిక సారములో ముగ్గురు దైవిక పురుషమూర్తులైయున్నాడు. దైవిక సమానత్వమును కూడా మనం చూశాము — దైవత్వములోని సభ్యులు వారి దైవిక లక్షణములలో సమానులు మరియు నిత్యులైయున్నారు.

నిత్యత్వములో ముగ్గురు పురుషమూర్తులుగా ఉనికిలో ఉన్న ఒకే దేవుడు ఉన్నాడు. తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు. త్రిత్వములోని ప్రతి పురుషమూర్తి శక్తిలోను మహిమలోను సమానులు "త్రిత్వము" అను పదం బైబిలులో ఎక్కడగా కనిపించకపోవచ్చుగాని, ఈ ఆలోచన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనములోని పేజీలన్నిటిలో కనిపిస్తుంది. దేవుడు ఎల్లప్పుడు త్రిత్వములో ఉనికిలో ఉన్నాడు, ఎల్లప్పుడూ ఉంటాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.